
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 14, జూన్ 2024 పేజీలు - 8



కేంద్ర మంత్రిని కలిసిన పిల్లి రామరాజు యాదవ్

# దరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



**బీబీనగర్‌లో :** వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కారించాలని యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి దరఖాస్తుల పరిష్కార పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును పారదర్శకతతో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ధరణి పెండింగ్ దరఖాస్తుల సమస్యలను పరిష్కారించాలని,చాల బాధ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్,డిప్యూటీ తహసీల్దార్ భగత్,తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ జిల్లా బ్యూరో

పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె తన చాంబర్ నుండి జిల్లాలోని ఆర్డీవోలు, తహసిల్దార్లతో ధరణీ, సీఎం ప్రజావాణి తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధరణిలో టిఎం 33లోకి దరఖాస్తులు రాగానే తక్షణమే నోటీసు జారీ చేయాలని చెప్పారు. ధరణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జాప్యం చేయవద్దని అన్నారు. క్షేత్ర స్థాయిలో తనిఖీ తర్వాత పరిష్కరించే వాటికి క్షేత్రస్థాయికి వెళ్లి తప్పనిసరిగా తనిఖీ చేసి పరిష్కరించాలని చెప్పారు. తహసిల్దారుల లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరిం చడంలో ఆర్డీవోలు పర్యవేక్షించాలని, అంతేకాక తహసిల్దారులతో ఎప్పటికప్పుడు సమీక్షించాలని, సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసులకు తక్షణం స్పందించి చర్యలు చేపట్టాల న్నారు. ఎక్కడైనా క్షేత్రస్థాయిలో సర్వే సమస్యలు ఉన్నట్లయితే వాటిని జాబి తా రూపొందించి పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం ప్రజావాణి దరఖాస్తుల పెండిన్సిపై ఆమె సమీక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశించిన 15 రోజుల్లోగా



పరిష్కరించాలని, ఆన్లైన్లో వీటన్నిటినిపూర్తి చేయాలని, ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న దరఖాస్తులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వివిధ దినపత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తపై రెవిన్యూ అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌కు రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవోలు, తహసిల్దారులు హాజరయ్యారు.

# మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలి

## ఎమ్మెల్యే మందుల సామేల్



మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. స్థానిక మున్సిపల్ సంఘం సమావేశ మందిరంలో చైర్మన్ గుర్రం కవిత అధ్యక్షతన గురువారం నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన రోడ్డుకు సంబంధించిన రోడ్డు, కల్వర్లు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించాలని పబ్లిక్ హెల్త్ డిపార్మెంట్ అధికారులకు తెలిపారు. లేని యెడల కాంట్రాక్ట్ రద్దు చేసి ఇతరులకు ఇవ్వాల న్నారు. ఇటీవల మంజూరైన 10 కోట్లకు ప్రపోజల్స్ తయారు చేయవలసిందిగా మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌ను ఆదేశించారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్యము సక్రమంగా నిర్వహించడం కొరకు రెండు స్వచ్ఛ ఆటోలు, ఒక ట్రాక్టర్ కొనుగోలు చేయుటకు సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్సీ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈఈ మనోహరి, ఎఈ సురేష్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర

నల్గొండ జిల్లా బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టడం జరిగిందని, ఆ పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై నల్గొండ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులు సిబ్బందితో సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం అమలుపై అలసత్వం వహించరాదని, ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించినా, పనులను పూర్తి చేయడంలో జాప్యం కలుగుతుందని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కేటాయించిన పనులను నిర్దేశించిన రెండు రోజులలో పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ మున్సిపల్ కమీషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, మెప్మా పిడి కరుణాకర్, మండల విద్యాశాఖ అధికారిని అరుంధతి, ఆయా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# కిట్స్‌లో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించారు. లక్ష్మి చెన్నకేశవ ఎంటర్‌ప్రైజెస్ వారికి డిజిటల్ మార్కెటింగ్ కొరకు 5గురు విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయమ తెలిపారు. ఎంపికైన వారికి రూ. 2.5 లక్షల వార్షిక వేతనం ఉంటుందని కంపెనీ నిర్వాహకుడు సీహెచ్ హరిబాబు పేర్కొన్నారు. కళాశాల అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైరెక్టర్ సీహెచ్ నాగార్జునరావు, ప్రిన్సిపాల్ పి గాంధీ, ఏఓ కృష్ణారావు పాల్గొన్నారు.

# గుట్టలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న చైర్‌పర్సన్

## ఎరుకల సుధాహేమేందర్ గౌడ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పట్టణంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రజలంతా సహకారం అందించాలన్నారు. కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డితో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నైతిక విజయం ఇండియా కూటమిదే

## చీర శ్రీశైలం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించిన ఇండియా కూటమిదే నైతిక విజయమని ఎంపీపీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చీర శ్రీశైలం అన్నారు. బీజేపీ బలం క్రమంగా తగ్గుతుందన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాజాగా భువనగిరి ఎంపీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయఢంకా మోగించి ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా ఎదిగిందన్నారు. పేద, బలహీన వర్గాలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో కూడా విజయపరంపర కొనసాగుతుందని శ్రీశైలం ధీమా వ్యక్తం చేశారు.

# ఇండోర్ స్టేడియంను కాపాడుకుందాం

## – వైస్ చైర్మన్ మాయ దశరథ



భువనగిరి, మేజర్‌న్యూస్ : బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలోని స్దానిక ఇండోర్ స్టేడియంను అన్యాక్రాంతం కాకుండ కాపాడాలని, వెంటనే 3.10 ఎకరాల భూమి చూట్టు ప్రహరి గోడ నిర్మించుటకు పనుల కోసం సంబందించిన టెండర్ ప్రక్రియను త్వరితగతిన టెండర్‌ను పిలిచి పనులను మొదలుపెట్టాలని,అట్టి భూమి అన్యాక్రాంతం కాకుండ తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.గత టిడిపి ప్రభుత్వ హయంలో ఇండోర్ స్టేడియంనకు 3.10 ఎకరాల స్దలంను తీసుకున్నారని,కాని కొంత మంది అ భూమిని కబ్జా చేస్తున్నారని,అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో జిల్లా బిజెపి ప్రదాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి కోటేష్,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్,రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# ఇసుక ట్రాక్టర్ సీజ్



మిర్యాలగూడ రూరల్ మేజర్ న్యూస్ః గురువారం రోజు ఉదయం 10 గంటలకు రుద్రారం గ్రామ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇసుక లోడుతో వస్తున్న ఒక ట్రాక్టర్‌ను ఆపి అనుమతి పత్రాలు చూపించమని అడగగా ఎలాంటి అనుమతి పత్రాలు కలిగి లేనందున అక్రమంగా ఇసుక రవాణీ చేస్తున్నందున దామరచర్ల మండలం నూనవత్ తండా గ్రామానికి చెందిన బాదావత్ రామ్ కొండ తండ్రి రూప్ల అను వ్యక్తి యొక్క ఇసుక ట్రాక్టర్‌పై కేసు నమోదు చేయనైనదని రూరల్ ఎస్సై మిర్యాలగూడ తెలిపారు.

# సింగిల్ విండో చైర్మన్‌గా పేలవపూడి





మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ నాగార్జున రైతు సేవా సహకార సంఘం నూతన చైర్మన్‌గా పేలవపూడి వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డిసిఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కంచర్ల అశోక్ రెడ్డిపై అవిశ్వాసం తర్వాత గురువారం నిర్వహించిన ఎన్నికల్లో పాల్గొన్న తొమ్మిది మంది డైరెక్టర్లు వెంకటేశ్వర్లుకు మద్దతు తెలపడంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. డైరెక్టర్ డాక్టర్ జి లక్ష్మి నర్సింహ్మారెడ్డి ప్రతిపాదించగా తాళ్లపల్లి స్వామి బలపరిచారు. రెండు రోజులలో వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని డిసిఓ చెప్పారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంఘము అభివృద్ధికి, రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయనున్నట్లు తెలిపారు. అనంతరం చైర్మన్ వెంకటేశ్వర్లతో పాటు డైరెక్టర్లను ఎమ్మెల్యే మందుల సామేల్, కాంగ్రెస్‌నాయకులతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# జాతీయ కుట్టు మిషన్ దినోత్సవం




నేరేడుచర్ల మేజర్ న్యూస్ః నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ కుట్టు మెషిన్ దినోత్సవం పురస్కరించుకొని నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో జానపాడు రోడ్డు నందు ప్రధాన బట్టల షాపుల ముందు కుట్టు మిషన్ వృత్తితో జీవనం సాగిస్తూ 30 సంవత్సరాలుగా వృత్తిని సాగిస్తున్న ముగ్గురిని మహబెల్లి శంకర్ జ్యోతిలను లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడమైనది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కుట్టు మిషన్ వృత్తిని 30 సంవత్సరాలుగా పనిచేసుకుంటూ ప్రధాన వీధిలో పనిచేస్తున్న వీరిని గుర్తించి సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి క్లబ్ సభ్యులు ఎస్కే యూసుఫ్, గుండ్రెడ్డి మూలగుండ్ల వెంకట్ రెడ్డి, మాతంగి సైదులు కొనతం అదిరెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల పై దాడులు ఆపాలని సీఎం ఆదేశంతో ఆర్ఎంపీల హర్షం

శాలిగౌరారం మేజర్ న్యూస్ : మారుమూల గ్రామాల్లోని అన్ని వర్గాల ప్రజలకు రాత్రనక, పగలనక అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులపై అధికారుల దాడులు వెంటనే ఆపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడంపై శాలిగౌరారం మండల ఆర్ఎంపిలు హర్షం వ్యక్తం చేశారు. గత కొద్ది రోజుల నుంచి గ్రామీణ వైద్యులపై ఎన్ఎంసి, టిఎంసి వారు దాడులు చేస్తున్నారని సుశ్రీత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొనుగోటి హనుమంతరావు, రాజేశ్వరరావు, శ్రీనివాస్ రాజు, చారి తదితరులు గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి గ్రామీణ వైద్యుల బాధలను వివరించడంతో స్పందించి, దాడులు ఆపివేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు వీపూరి పరాంకుశం, దునక వెంకన్న, బండారు ధనుంజయ, మాదు వెంకన్న, శీలం శంకర్, దామెర్ల శ్రీనివాస్, అశోక్, దొనకొండ అంజయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# మహదేవ రెడ్డిని ఘనంగా సన్మానించిన పిఆర్టీయూ మండల శాఖ



ఆత్మకూర్(ఎం) మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గెజిటెడ్ ఎచ్ఎంగా పదవి భాధ్యతలను తీసుకున్న కే.మహదేవ రెడ్డిని పిఆర్టీయూ మండల శాఖ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమములో యాస రద్మారెడ్డి,జిల్లా నాయకులు పాండురంగం, కృష్ణారెడ్డి, కరుణాకర్, చిత్తరంజన్,అరవింద రాయుడు,లక్ష్మణ్,రవీందర్ ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# బీసీ కుల గణనకు చర్యలు చేపట్టాలా

## – జూకంటి ప్రవిణ్ కుమార్



రాజపేట మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసినందున బీసీల సమగ్ర కులగణను వేగవంతం చేయాలి బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా మండల పరిదిలోని పారుపల్లి గ్రామములో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశంలో మాటలాడుతు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఆధికారంలోకి రాగానే బీసీ కులగణనకు 150కోట్ల బడ్జేట్‌ను విడుదల చేసినదని,అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కులగణను వేంటనే చుపట్టాలని ,బీసీలకు రిజర్వేషన్లు పెంచి,స్దానిక సంస్దల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప

# యమ్‌వియన్ ప్రజా వైద్యశాల

## పి.నర్సిరెడ్డి

నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నర్రా రాఘవరెడ్డి స్మారక ప్రజా వైద్యశాల, ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షుగర్, బీపీ, ఫిట్స్, పక్షవాతం రోగులకు 2024 జూన్ 16మూడో ఆదివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంవిఎన్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జబ్బులు ఉన్నవారు 2, 3 రోజులకు ముందే టెస్టులు చేసుకుని, ప్రస్తుతం వాడే మందులు డాక్టర్ రాసిన స్లిప్పులు, పరీక్ష రిపోర్టులు తీసుకొని రావాలని కోరారు. శిబిరంలో డాక్టర్ గోపాలం శివన్నారాయణ పాల్గొంటారు.

# ఉరి వేసుకొని మహిళ మృతి



జాన్ పహాడ్ గ్రామంలో ఉబెల్లి ఉమా తండ్రి సురేందర్(27) ఎస్సీ మాదిగ అనే యువతికి సూర్యాపేట జిల్లా మోతేకు చె ందిన కొండ ప్రదీప్ అనే వ్యక్తితో మూడు నెలల క్రితం వివాహం జరిగింది. అయితే ఇటీవల కాలంలో ఆమె భర్తకు జాబ్ పోవడం జరిగింది. గత నాలుగు రోజుల క్రితం తన పుట్టింటికి వచ్చింది. ఉద్యోగం పోయిందని మనస్తాపం చెంది బుధవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు చున్నితో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు తల్లి మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సర్వీస్ రోడ్డు కోసం రైతుల ధర్నా






కోదాడ, మేజర్ న్యూస్ : కొత్తగా నిర్మిస్తున్న జాతీయ రహదారి 365ఏ కి సర్వీస్ రోడ్డు నిర్మాణం చేయాలని రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సామినేని రమేష్, సామినేని నరేష్‌లు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణం కోసం తమ్మరబండపాలెం, అల్వాలపురం గ్రామాల రైతులు తమ భూములను ఇచ్చారన్నారు. ఇప్పుడు తమ భూములకు రాకపోకలు సాగించాలంటే సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన మాకు కష్టంగా ఉందన్నారు. సర్వీస్ రోడ్డు లేకపోతే చుట్టూ తిరిగిరావాల్సి వస్తుందన్నారు. దీనితో 5 నుంచి 6 కిలో మీటర్ల మేర దూరం పెరుగుతుందన్నారు. మా గ్రామాల నుంచి వెళ్తున్న రహదారికి మేము భూములు ఇచ్చి సహకరిస్తే, మా సమస్యను అధికారులు పట్టించుకోకుండా నిర్మాణ పనులు చేయించడం ఏమిటని ప్రశ్నించారు. సర్వీస్ రోడ్డు సమస్య గురించి గతంలో అధికారులను సంప్రదిస్తే చూస్తాం, చేస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దుర్గాపురం బైపాస్ నుంచి తమ్మరబండపాలెం బ్రిడ్జి వరకు సర్వీసు రోడ్డు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. సర్వీస్ రోడ్డు కోసం మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకొచ్చి, వినతి పత్రాలు అందజేసినట్లు వివరించారు. రైతులు పోతురాజు హరికృష్ణ, జి కోటి నారాయాణ, వేముల దాసు, నాగేశ్వరరావు, గోవిందు, లక్ష్మీనారాయణ, అప్పారావు, సన్నే రామకృష్ణ, ఆలేటి వేలాద్రి పాల్గొన్నారు.

# నేరస్థుడు నర్సింహులు రిమాండ్

మోత్కూర్ మేజర్ న్యూస్ః మున్సిపల్ కేంద్రంలోని ముత్యాలమ్మ బావిలోకి మాటూరి కవితను నీటిలోకి నెట్టివేసి ఆమె మృతికి కారణమైన భువనగిరి మండలం ముత్తిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాకోళ్ల నర్సింహులును రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. నేరస్తుని వ్యవసాయ పొలం వద్ద కూలి పనులు చేయటానికి వచ్చిన సందర్భంలో వీరిరువురి మధ్య అక్రమ సంబంధం ఏర్పడిందని, గురువారం సాయంత్రం ముత్యాలమ్మ బావి దగ్గర ఈత కొట్టడానికి వెల్లిన సమయంలో ఈత రానటువంటి మృతురాలు కవితను నేరస్తుడు నీటిలోకి నెట్టివేసి హత్య చేసి అక్కడి నుండి పరారైనట్లు తెలిపారు.

# మున్నూరు కాపులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

## సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్



కోదాడ, మేజర్‌న్యూస్ : మున్నూరు కాపులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ పేర్కొన్నారు. సన్నీరు మురళి ఆధ్వర్యంలో పార సీతయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గెలవడం శుభపరిణామం అన్నారు. తెలంగాణలో కూడా మున్నూరు కాపులు ఏకం కావాలన్నారు. సీనియర్ నాయకుడు పార సీతయ్య మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపు అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కోల నాగేశ్వరరావు, ఉపేందర్, బండ్ల కోటయ్య, బుచ్చిబాబయ్, శ్రీను, ప్రసాద్, సైదులు, పొట్టా కిరణ్, కొండలు, గంట శ్రీను, వీరాంజనేయులు, ధనుంజయ నాయుడు, దూళిపాల శ్రీనివాసరావు, నామ నాగేశ్వరరావు, రామిశెట్టి రామయ్య పాల్గొన్నారు.

# మడేలయ్య గుడి మూడవ వార్షికోత్సవం సందర్భంగా పూజ

## సూర్యాపేట జిల్లా ఓబిసి చైర్మన్ శెట్టి రామచంద్రరావు



మేళ్లచేరువు, మేజర్‌న్యూస్ ః గురువారం నాడే మేళ్లచెరువు మండల కేంద్రంలో మడేలయ్య గుడి మూడవ వార్షికోత్సవం సందర్భంగా పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఓబిసి చైర్మన్ శెట్టి రామచంద్రరావు, మాజీ వైస్ సర్పంచ్ బుస్సా శ్రీనివాస్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు నేర్ణకంటి శ్రీనివాసరావు, వంశీ, వెంకన్న, భక్తులు పాల్గొన్నారు.

# హావర్లీ బేసిక్ టీచర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

శాలిగౌరారం మేజర్ న్యూస్ః శాలిగౌరారం మండలం వల్లాల మోడల్ స్కూల్‌లో హావర్లీ బేసిక్ టీచర్ పోస్ట్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి రాగిణి ఒక ప్రకటనలో కోరారు. 9వ తరగతి నుంచి సీనిర్ ఇంటర్ వరకు ఎకనామిక్స్ బోధించే వారు ఎంఎ ఎకనామిక్స్‌తో బి.ఈడి చేసి 3 నుంచి 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండలన్నారు. ఈ నెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ నెల 20న డెమో క్లాస్ నిర్వహిస్తామన్నారు. అర్హులైన అభ్యర్థులు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ రాగిణి తెలిపారు.

# అక్షర సూరీడు రామోజీకి ఘన నివాళి




మేళ్లచేరువు, మేజర్‌న్యూస్ ః ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, ప్రపంచంలోనే అతిపెద్ద సినీ స్టూడియో రామోజీ ఫిలిం సిటీ నిర్మాత, పద్మ విభూషణ్ చెరుకూరి రామోజీరావు మరణం బాధాకరం, ఆయన జర్నలిజం, సినిమాల్లో చరిత్ర సృష్టించాడు. ఉత్తమ జర్నలిస్టులను అందించిన అక్షర మోధుడు. తెలుగు వారందరికీ తీరని లోటు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకంటూ బుధవారం సాయంత్రం ఖైరతాబాద్‌లోని అన్ని పార్టీలకు చెందిన వారు స్థానిక గ్రంథాలయం కూడలిలో నివాళీ అర్పించారు. కార్యక్రమంలో మహేష్ యాదవ్, ఎస్‌కె ఫరీఫ్, నగేష్, పృథ్వీరాజ్, సురేష్, రాజేందర్ యాదవ్, అజయ్, సంజీవ్, సుధాకర్ యాదవ్, ఎన్ శివ, పూస మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి


## – మంగ ప్రవీణ్



భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లాలోని అట్టి ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్న అధిక ఫీజులు,చట్టవిరుద్ధంగా అమ్ముతున్న పాఠ్యపుస్తకాలు,టై,బెల్ట్‌లు ఇష్టం వచ్చిన ధరలకు అమ్ముతు,విద్యార్థుల తల్లిదండ్రుల జోబులను ఖాలీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరుతు జిల్లా కలెక్టర్ కార్యలయంలోని ఏవో జగన్‌కు వినతి పత్రంను ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఇచ్చారు.ఈ సందర్భంగా మాటలాడుతు పాఠశాలలో వివిధ పేర్లతో లధిక ఫీజులను వసూలు చేస్తున్నారని,ఆరోపించారు.చట్ట విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక నిఘా పెట్టి,అట్టి పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో జిల్లా ప్రదాన కార్యదర్శి సురపంగ చందు, జిల్లా కార్యదర్శి ఎండి మసూద్,అసేంబ్లీ అధ్యక్షులు వినయ్ పాల్గోన్నారు.

# ఎల్‌ఈడీ బల్బులను ప్రారంభించిన ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వరరావు

మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ ః గురువారం సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో గ్రామంలో ఉన్న అన్ని విద్యుత్ స్తంభాలకు ఎల్‌ఈడి బల్బులను ప్రారంభించిన మేళ్లచెరువు ఎంపీపీ పద్మ సైదేశ్వర రావు, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.



సూర్య



# సిపిఎం సీనియర్ నాయకుడు పెద్దులు మరణం పార్టీకి తీరని లోటు

## పాలడుగు నాగార్జున



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : సిపిఎం సీనియర్ నాయకుడు కనగల్లు గ్రామ వాసి నర్సింగు పెద్దులు మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి అన్నారు. కనగల్లు గ్రామంలో పెద్దద్దులు భౌతిక కాయానికి పూలమాలంకరణ చేసి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల కొరకు గ్రామ గ్రామాన కృషి చేశారని అన్నారు రైతులు ఎదుర్కొంటున్న ఎస్ఎల్బీసీ కాల్వ కొరకు ఉద్యమాలు పోరాటాలు చేశారని తెలిపారు. కూలీలకు కూలి రేట్లు పెరగాలని జరిగిన ఉద్యమాలలో పాల్గొన్నారు సింగిల్ విండో డైరెక్టర్‌గా గెలిచి ప్రజలకు సేవలు అందించారు. కామ్రేడ్ ఆశయాల సాధన కొరకు కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, నన్నూరి వెంకట రమణారెడ్డి, పుచ్చకాయల నర్సిరెడ్డి, మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు ఎండీ అక్రమ్, ఎండి సుల్తానా, బ్రహ్మానంద రెడ్డి, మాజీ సర్పంచులు చిట్ల లింగయ్య, నర్సింగ్ కృష్ణయ్య, ఎంపిటిసి పాలకూరి సైదులు, శ్రీహరి, దోమలపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఫెన్సింగ్ కడీలను ధ్వంసం చేసిన వారి పై

# చర్య తీసుకోవాలంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

రాజేపేట, మేజర్‌న్యూస్ : రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన బిచ్చాల సత్తమ్మకు చెందిన సర్వేనెంబర్ 173లో వున్న ఒక ఎకరం భూమి ఫెన్సింగ్ కడీలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు గురువారం తెలిపారు. భర్త బిచ్చాల బాలయ్య సాదా బైనామా ద్వారా 1998లో కొనుగోలు చేసినట్లు, తహసిల్ కార్యాలయం ద్వారా ఆంధ్రప్రదేశ్ పాస్‌బుక్కులు చేసుకున్నట్లు ఖాస్తు, కాబ్జా తామే ఉన్నట్లు దరణి ద్వారా కొత్త పాస్ బుక్కు రాలేదని, దరణి పట్టాదార్ పాసు బుక్ కోసం మీ సేవ ద్వారా దరఖాస్తు చేసినట్లు వివరించారు. అట్టి కాగితాలు విచారణలో ఉన్నవని, ఖాస్తు, కబ్జాలో ఉన్న భూమిలోకి పాత పట్టాదారులు మహమ్మద్ యారూబ్, మహమ్మద్ షబానా అనే ఇద్దరు వ్యక్తులు కొంతమందిని పిలిపించి తమ పొలం చుట్టూ ఉన్న కడీలను ధ్వంసం చేశారని, తమనే బెదిరిస్తున్నారన్నారు. తమ భర్త సంపాదించిన ఆస్తి అక్రమంగా తీసుకుంటే తమకు చావు తప్పదని, న్యాయం చేయాలని కోరుతూ పొలంలో కడీలు పగలగొట్టిన వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు



భువనగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర శాసన మండలిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేంధర్ రెడ్డి ఇటీవ వరంగల్,ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల స్దానం నుండి కాంగ్రేస్ అభ్యర్దిగా గెలుపొందిన తీన్మార్ మల్లన్న చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమమునకు కాంగ్రేస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ, మంత్రులు జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో కలసి భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి శుకాంక్షలు తెల్పారు.



**దేవరకొండ :** వరంగల్- ఖమ్మం – నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలుపొందిన తీన్మార్ మల్లన్నకు నేడు హైదరాబాద్ శాసన మండలిలో ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం శాసనమండల చైర్మన్‌గా గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, నూతనంగా ఎన్నికైన ఎంపీ రఘువీర్ రెడిడతో పాటు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, హార్థిక శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్.

**తుర్కపల్లి :** ఉమ్మడి నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్న ప్రమాణ స్వీకారం కార్యక్రమం శాసన మండలిలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ హాజరై శాలువాతా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మల్లన్నతో ఎమ్మెల్సీగా ప్రమాణం చేయించారు. ఇటీవల జరిగిన ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఆయన ఘనవిజయం సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసి నేతలు మందల భాస్కర్, దరువు ఎల్లన్న, దుర్గం భాస్కర్, ఆలేరు నియోజకవర్గం నాయకులు అరిగె మహిపాల్, లింగంపల్లి రవి, గుండు శేఖర్ రాజ మల్లారెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.



## చండూర్ పట్టణంలో అర్థాంతరంగా ఆగిపోయిన

# రోడ్డు వెడల్పు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్



చండూర్, మేజర్‌న్యూస్ : పట్టణంలో అర్ధాంతరంగా ఆగిపోయిన రోడ్ల వెడల్పు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో గురువారం చండూర్ ఆర్డీదో సుబ్రహ్మణ్యంకు వినతిపత్రం అందజేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ చండూర్ పట్టణంలో దాదాపు అభివృద్ధిలో భాగంగా రోడ్ల వెడల్పు, డ్రైనేజీపనులు మొదలుపెట్టి సుమారు పది నెలల కావస్తున్నా పనులు అసంపూర్తిగా ఆగిపోయాయని దీని వలన వర్షం వచ్చినప్పుడు డ్రైనేజీలోకి నీరు వెళ్లకుండా రోడ్ల మీదనే నిలిచి చెరువులను తలపిస్తున్నాయని వాపోయారు. దీని వలన ప్రయాణికులకు, వాహనాలకు ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా మార్కెట్ వ్ద వేసిన కంకర వలన వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. రాళ్లు వాహనాల కింద పడి పైకి లేచి గాయాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. కాంట్రాక్టర్ ఇష్టానుసారం పనులు చేయడం వలన రోడ్డు సమాన భాగాలు చేయకుండా కొన్ని ప్రాంతాల్లో తన ఇష్టానుసారం చేసినట్లు వాదనలు వినిపిస్తున్నాయన్నారు. తక్షణం సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు వెడల్పు 100 ఫీట్లు ఉండే విధంగా చేయాలని కోరారు. అవకతవకలకు పాల్పడిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమ, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, బోడ ఆంజనేయులు, బూతురాజు శ్రీహరి, తడకమల శ్రీధర్, సోమ శంకర్, బొబ్బిలిశివ, దుస గణేష్, దోటి శివ, ఇరిగి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తుల అరెస్ట్

పాలకీడు మేజర్ న్యూస్ః జాన్‌పహాడ్ గ్రామంలోని వెన్నెల స్కూల్ సమీపంలోని ప్రేమ్ సాగర్ ఇంట్లో మంగళవారం రాత్రి జాన్ పహాడ్ గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా స్థానికుల సమాచారం మేరకు స్థానిక ఎస్సై అక్కడికి సిబ్బందితో వెళ్లి పట్టుకోవడం జరిగింది. పేకాట ఆడుతున్న అంచురి సైదిరెడ్డి,షేక్ పెద్దమస్తాన్, షేక్ షరీఫ్, అజ్మీర శంకర్ నాయక్, షేక్ మౌలాలి,షేక్ సైదులు లను అదుపులోకి తీసుకొని వారి వద్ద గల 22100 నగదును 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆరుగురు వ్యక్తులతో పాటు ఇంటి యజమానిపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని పాలకవీడు ఎస్సై లక్ష్మి నరసయ్య ప్రతిక ప్రకటనలో తెలిపారు.

# నేడు విద్యార్థులతో కలసి తల్లిదండ్రులు రావాలి

## - పంగరెక్క స్వామి



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఏప్రిల్ 23వ తేదిన గత విద్యా సంవత్సరం పాఠశాలలకు ప్రభుత్వ సెలవులు ప్రకటించి తిరిగి జూన్-12వతేది నుండి పాఠశాలలు ప్రారంబం అవుతున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని అన్ని ప్రభుత్వ బడులలో పారిశుద్ధ్య కార్మికులతో పాఠశాల ప్రాంగణంను శుభ్రం చేయించాలని తెల్పాడంతో భువనగిరి పట్టణంలోని 8వ వార్డులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పిచ్చి చెట్లను,ముళ్ళ చెట్టలను,గడ్డిని ఇతరాత్ర పారిశుద్ధ్య పనులను 8వ వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి దగ్గరుండి పనులను చేయించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాటలాడుతు ఈనెల 12వ తేది నుండి బడులు ప్రారంబమౌతున్న సందర్భంగా మొదటి రోజు విద్యార్ధులు తమ తల్లిదండ్రులను బడికి తీసుకురావాలని తెల్పారు.ఈ సందర్భంగా విద్యార్ధులు తమ గోళ్లను కత్తిరించుకోవాలని,జుట్టును కూడ కత్తిరించుకోవాలని,బడిలోనే విద్యార్ధులకు ఉదయం రాగి జావ,మధాహ్నం భోజనం కూడ కలదని కూడ కలదని తెల్పారు.ప్రతి విద్యార్ధికి స్కూల్ డ్రస్స్,షూ్యలు,నోట్‌బుక్స్ ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుందని తెల్పారు.తల్లిదండ్రులే తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని కోరారు.ఇంకా బడిని సమర్ధ వంతంగా నబుపుటకు తల్లిదండ్రులు తమ సలహాలను,సూచనలను ఇవ్వాలని కోరారు.అనంతరం రాంనగర్‌లో ఉన్న ప్రభుత్వ బడిని దగ్గరుండి శుభ్రం చేయించిన కౌన్సిలర్ పంగరెక్క స్వామి. ఈ కార్యక్షకమములె ఇట్టబోయిన సబిత గోపాల్,మున్సిపాల్ సిబ్బంది,వార్డు ప్రజలు పాల్గోన్నారు.

# దివ్య ఆటోమొబైల్స్ ప్రారంభం

## డిల్లీ ఎన్ఎస్‌జీ టీం కమాండర్ సత్తార్ ఖాన్, మంగళరామ్





కోదాడ, మేజర్‌న్యూస్ : పట్టణంలోని ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటుచేసిన దివ్య ఆటో మొబైల్స్‌ను ముఖ్య అతిథులు డిల్లీ ఎన్ఎస్‌జీ టీం కమాండర్ సత్తార్ ఖాన్, మంగళరామ్‌లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నాణ్యమైన స్పేర్‌పార్ట్స్ అమ్మి వాహనదారుల నమ్మకాన్ని గెల్చుకోవాలన్నారు. నిర్వాహకులు నేమరాం పటేల్ మాట్లాడుతూ తమ వద్ద అన్ని కంపెనీల ఆటోమొబైల్ స్పేర్‌పార్ట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఆటోమొబైల్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, హుజూర్‌నగర్ సీఐ శరబందరాజు, నాయకులు పాల్గొన్నారు.

# గణపవరంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు



కోదాడ, మేజర్ న్యూస్ : గణపవరం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ నిధులు రూ.25 లక్షలతో గ్రామంలో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిధుల కోసం ప్రయత్నించిన మాజీ సర్పంచ్ పొట్టా శ్రీవిజయ కిరణ్, సహకరించిన ఎంపీ లింగయ్య యాదవ్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు పొట్టా శ్రీ విజయ కిరణ్, ముడియాల వెంకటరెడ్డి, కొలిశెట్టి వెంకన్న, జంగం తిరపయ్య, శెట్టి శంకర్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన శంకరమ్మ

మోత్కూర్ మేజర్ న్యూస్: భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని హైదరాబాదులో తన నివాసంలో తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడి మాతృమూర్తి కాసోజు శంకరమ్మతో పాటు కాంగ్రెస్ నాయకులు కలిసి విజయాభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు అంజయ్య, పొడిచెడు మాజీ సర్పంచ్ లెంకలపల్లి భిక్షం, తదితరులు పాల్గొన్నారు.



# బ్రహోత్సవాలకు ప్రభుత్వ విప్‌ను ఆహ్వానించిన మండల జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్



రాజపేట మేజర్‌న్యూస్:మండల పరిదిలోని రఘునాధపురం గ్రామములో వేంచేసి ఉన్న కోరికలను తీర్చే శ్రీభూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయ దశమ వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాస్థానం ప్రదాన అర్చకులు శ్రీ లక్ష్మినరసింహ చార్యులు వారికి హయగ్రీవ్ దేవస్థానం వారి స్వగృహం వద్ద రాజపేట ఎఎస్ఐ సుధాకర్‌రెడ్డి,రాజపేట మండల జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్‌లు కలసి అహ్వాన పత్రికను దేవస్థాన వైస్ చైర్మన్ రాజకొండ స్వామి అందజేసారు.ఈ సందర్భంగా బ్రహోత్సవాలలో భాగంగా 14వ తేది శుక్రవారం 11గంటలకు జరిగే శ్రీ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవానికి రావలసినదిగా కోరారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య,మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్,బల్ల యాదేశ్, దొంకన భాస్కర్ గౌడ్, ఉత్సవ కమీటి అధ్యక్షులు వల్లకాటి బాబురావు,సభ్యులు బొద్దుల వెంకటేశం, సామల భాస్కర్,కట్కం సంతోష్,చిన్నబాల సిద్దులు,చిప్ప సుదర్శన్ పాల్గోన్నారు.

# పంప్కిన్ ప్యాచ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభించడం అభినందనీయం

## మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా కేంద్రంలో పంప్కిన్ ప్యాచ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పాఠశాలను మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, 39వ వార్డు కౌన్సిలర్ దాసరి సాయి కుమార్, ప్రిన్సిపాల్ హురీన్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నల్గొండలో మొదటిసారిగా ఇలాంటి పాఠశాల ఏర్పాటు చేయడం పట్టణ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ 2 నుండి 6 సంవత్సరాల పిల్లలకు మా క్యాంపస్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రొగ్రాం సెన్సరీప్లే, ఫొనెమిక్ అవేర్‌నెస్, విజువల్ పర్సెప్షన్ వయస్సుకి తగిన లెర్నింగ్ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# వాటర్ కూలర్స్ ఏర్పాటు

## మార్కెట్ కార్యదర్శి అశోక్

కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో రైతుల కోసం 2 వాటర్ కూలర్స్ ఏర్పాటు చేసినట్లు అధికారులు అశోక్, రంజిత్ పేర్కొన్నారు. భద్రత నిమిత్తం ఇనువ చువ్వలతో వెల్డింగ్ చేయించి గదిగా మార్చి, కూలర్స్ అమర్చినట్లు పేర్కొన్నారు. మార్కెట్ కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ రైతుల అవసరాలు తీర్చేలా పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



# బేగంబజార్‌లోని శాంతి ఫైర్ వర్క్స్ ప్రక్కన ఓ హోటల్ యాజమాన్యం రోడ్డుమీదే స్టీల్ మెట్ల నిర్మాణం

## పట్టించుకోని బల్దియా సర్కిల్-14 టౌన్ ప్లానింగ్-ట్రాఫిక్ పోలీసులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బేగంబజార్ శాంతి ఫైర్ వర్క్స్ ప్రక్కనగల హోటల్ వెనస్ ఇన్ ప్రాంతం ప్రధాన రోడ్డు మార్గం నిత్యం భారీ వాహనాలతోపాటు ద్విచక్రవాహనాలతో రద్దీగా దర్శనమిచ్చే ప్రధాన రోడ్డు మార్గం. నిత్యం ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుంటాయి. ఈ నేపథ్యంలో హోటల్ యాజమాన్యం ఆకస్మాత్తుగా ఫుట్‌పాత్ రోడ్డుమీదే స్టీల్ మెట్లను నిర్మించి, ప్రధాన రోడ్డును మరింత ఇరుకుగా మార్చివేయడంపట్ల స్థానికులనుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అంతేగాక, ప్రక్కనగల చెట్టునుసైతం కొంతమేరకు నరికివేశారు. అయినా బేగంబజార్ మార్కెట్లలోని పలు ప్రాంతాల్లో ఫుట్‌పాత్ రోడ్లమీదే భవన యాజమాన్యాలు స్టీల్ మెట్లను నిర్మించుకుని,రోడ్లను మరింత ఇరుకుగా మార్చివేస్తున్నారని గోషామహల్ నియోజకవర్గం డెవలప్‌మెంట్ ఫోరం కన్వీనర్ బద్దం సతీష్‌గౌడ్ తీవ్రంగా విమర్శిస్తున్నారు. రోడ్లమీదే స్టీల్ మెట్లను నిర్మించడంపట్ల స్థానిక ప్రజలనుంచి,వాహనాదారులనుంచి,పాదచారులనుంచి విమర్శలు వినవస్తున్నాయి. ఈ విషయంలో బల్దియా గోషామహల్ సర్కిల్-14 టౌన్ ప్లానింగ్ విభాగం అధికార,సిబ్బందిమాత్రం తమకేమిపట్టనట్లుగా వ్యవహారిస్తున్నారని బద్దం సతీష్‌గౌడ్ ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది సర్కిల్ పరిధిలో ఏవరైనా రెండంతస్థులకుపైగా భవన నిర్మాణాలను చేపడితే, వెంటనే ఆ భవన యాజమానికి అన్ని అనుమతులు తీసుకుని నిర్మాణం పనులు చేపట్టాలంటూ హెచ్చరిస్తుంటారు. అదే ఈ సర్కిల్‌లో దర్జాగా ఫుట్‌పాత్ రోడ్లమీదే స్టీల్ మెట్లను నిర్మిస్తేమాత్రం తమకేమిపట్టనట్లుగా, చూసి,చూడనట్లుగా వ్యవహారిస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. ఈ విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు,ట్రాఫిక్ పోలీసులు ఏవిధంగా స్పందిస్తారనేది వేచిచూడాలి.

## బేగంబజార్ మార్కెట్లలో రోడ్డుమీదే నిర్మించిన స్టీల్ మెట్లను తొలగించాలి-కన్వీనర్ బద్దం సతీష్‌గౌడ్



బేగంబజార్‌లోని పలు మార్కెట్లలో దుకాణాదారులు, భవన యాజమానులు దర్జాగా ఫుట్‌పాత్ రోడ్లమీదే స్టీల్ మెట్లను నిర్మించుకోవడం ఆ రోడ్లు మరింత ఇరుకుగా మారుతున్నాయని,రాకపోకలకుకూడ తీవ్ర ఇబ్బందులు నెలకుంటున్నాయని,గోషామహల్ నియోజకవర్గం డెవలప్‌మెంట్ ఫోరం కన్వీనర్ బద్దం సతీష్‌గౌడ్ ఆవేదనను వ్యక్తం చేశారు. తాను పలుమార్లు బల్దియా సర్కిల్-14 టౌన్ ప్లానింగ్ అధికార,సిబ్బంది దృష్టిని అక్రమ నిర్మాణల గురించి, రోడ్లమీదే దర్జాగా స్టీల్ మెట్లను నిర్మిస్తున్న వారిమీద చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన తమకేమిపట్టనట్లుగా వ్యవహారిస్తున్నారని ఆయన "మేజర్‌న్యూస్"కు తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికార,సిబ్బంది నిర్లక్ష్యం,ఆశ్రద్ధవల్లనే, సర్కిల్‌లోని పలు ప్రాంతాల్లో అక్రమ భవన నిర్మాణాలు,రోడ్లీమీదనున్న చెట్లనుసైతం నరికివేసి,స్టీల్ మెట్లను నిర్మించి,రోడ్లను ఇరుకుగామార్చివేసి,ట్రాఫిక్ సమస్యలను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో ట్రాఫిక్ పోలీసులుకూడ తగిన చొరవ తీసుకోవల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన చెప్పారు.

## న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించే సింహవాహినీ శ్రీమహంకాళి అమ్మవారి బోనాలకు ఏర్పాట్లు చేపట్టాలంటూ మంత్రికి వినతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃచారిత్రాత్మకమైన లాల్ దర్వాజాలోని సింహవాహినీ శ్రీమహంకాళి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేపట్టాలంటూ ఆలయ కమిటీ ప్రతినిధి బృందం గురువారం బంజారహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి,జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌నుకల్సి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆలయ కమిటీ చైర్మన్ సి. రాజేందర్ యాదవ్,కన్వీనర్ జి. అరవింద్‌కుమార్‌గౌడ్,మాజీ చైర్మన్లు కె. వేంకటేష్,బంగ్లా రాజు యాదవ్, సి.వేంకటేష్,సి.రాజ్‌కుమార్ యాదవ్, జె. లక్ష్మినారాయణ గౌడ్ కమిటీ ప్రతినిధులు ఏ. వినోద్‌కుమార్,బి.విఠల్,రవి తదితరులుకల్సి కల్సి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత డిల్లీలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేవిధంగా ప్రతి ఏటా ఆషాడ మాసంలో ఆనవాయితీగా బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం వచ్చే నెల జూలై,8,9,10 తేదిల్లో ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మూడు రోజులపాటు పదవ వార్షికోత్సవ బోనాల ఉత్సవాలను కనివిని ఏరుగనిరీతిలో నిర్వహిస్తున్నామని వారు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతి సంవత్సరం మాదిరిగా ఢిల్లీలో జరిగే బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీవారు రాష్ట్ర మంత్రికి విన్నవించారు.

## సకలాభీష్ట ప్రదాయిని శక్తి స్వరూపిణి : ఎమ్మెల్సీ వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సకలాభీష్ట ప్రదాయిని శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కొలవడం వల్ల అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. గురువారం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ సీసలబస్తి లోని శ్రీ జైదుర్గ నవదుర్గ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యేలు వివేకానంద, అరికెపూడి గాంధీలు ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో చండీ హెూమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన జై దుర్గ నవదుర్గ అమ్మవారిని కొలవడం ద్వారా అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కొలుకుల జైహింద్, పాపయ్య గౌడ్, విట్టల్ ముదిరాజ్, మెట్ల శీను, దాసు, అజ్రత్ అలీ, సాయిలు యాదవ్, విటల్, మహంకాళి, వెంకటేష్, బ్రహ్మాచారి, భోగ రాజేష్, ఆంజనేయులు యాదవ్, రాయి రాజేష్, నరసింహారెడ్డి, నర్సింగ్ గౌడ్, లక్ష్మణ్, గణేష్, విగ్నేష్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎంపీపీ దాసరి ఎల్లుబాయి



కొంపల్లి మేజర్ న్యూస్ : శామీర్ పేట్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎంపీపీ దాసరి ఎల్లుబాయి అన్నారు. గురువారం శామీర్ పేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్పీఆర్ కళాశాల వద్ద ఉన్న కాలనీ లో భూగర్భ డ్రైనేజీ తో పాటు పలు అభివృద్ధి పనులకు రూ.8.30 లక్షలతో అధికారులతో కలిసి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల కోడ్ కారణంగా అభివృద్ధి పనులు ఆగిపోయాయని అన్నారు. కోడ్ ముగియడంతో వెంటనే అభివృద్ధి పనుల్ని నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికల్ని రూపొందించినట్లు తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొదటగా భూగర్భ డ్రైనేజీ పనులను రోజుల వ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్థానికంగా చేపట్టే ప్రతి అభివృద్ధి పనులలోను తూచా తప్పకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాయిబాబా, మండల కో ఆప్షన్ సభ్యులు మజిబుధీన్, స్పెషల్ ఆఫీసర్ విజయ లక్ష్మీ, సోసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య, డైరెక్టర్ భూమిరెడ్డి, దాసరి బాబు, పంచాయతి కార్యదర్శి మౌనిక, మాజీ వార్డ్ మెంబర్ లు, అంగన్ వాడి టీచర్లు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితులకు పదేళ్ల కఠిన కారాగార శిక్ష





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అకారణంగా వ్యక్తిపై దాడి చేయడమే కాకుండా మరణానికి కారణమైన విటల్వాడి వాసులకు పదేండ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 11 వేల జరిమానా మెట్రోపాలిటన్ సెషన్ కోర్టు విధించింది. కేసు వివరాల్లోకి వెళ్తే.... 23 ఏప్రిల్ 2018లో నారాయణగూడ లోని విటల్వాడీలో బీదర్ వాసి శివాజీ కిరాయికి ఉంటున్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా తమ్ముడు సంజు బీదర్ నుంచి అన్న వద్దకు వచ్చాడు. ఆ సందర్భంగా మిత్రులతో కలిసి అన్నదమ్ములు ఇంటి పైన మద్యం సేవిస్తున్నారు. ఈ సమయంలో ఇంటి యజమాని కుమారుడు బస్వంత్ కుమార్ అతని స్నేహితుడు నాగేందర్ తో వచ్చి వారిని అకారణంగా విచక్షణారహితంగా కొట్టారు. దీంతో తీవ్రమైన గాయాలతో సంజు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించాడు. అప్పటి ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ కేసు నమోదు చేసి నిందితులైన బస్వంత్ కుమార్ ,నాగేందర్ ను అరెస్టు చేసి కోర్టులో చార్జి సీటు దాఖలు చేశారు. కోర్టులో ఈ కేసు సంబంధించిన ట్రయల్స్ పూర్తి అనంతరం నేడు నిందితులిద్దరికీ 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 11 వేల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రామిరెడ్డి, శైలజలు నిందితులకు శిక్ష పడే విధంగా కోర్టులో వాదనలు వినిపించారు. ఈ కేసులో దర్యాప్తును సమర్థవంతంగా నిర్వహించిన నాటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ పి రమేష్ కుమార్, అనంతరం ట్రైల్స్ నడిపించిన ప్రస్తుత ఇన్స్పెక్టర్ యు చంద్రశేఖర్ ,అడ్మిన్ ఎస్సై జి నరేష్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ జి రాజగోపాల్ ,సమన్స్ కానిస్టేబుల్ ఈ శ్రీనివాసులను ఉన్నతాధికారులు ఈ సందర్భంగా అభినందించారు.




కాప్రా, మేజర్ న్యూస్.. కాప్రా ఎల్లారెడ్డిగూడా దారిలో డాబాగార్డెన్ కల్వర్టు ను గురువారం కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పరిశీలించారు. కల్వర్టు నిర్మాణము, ప్రమాదకర విద్యుత్ స్థంబాల తొలగింపు పనులను పూర్తి చేసినందుకుగాను ఎల్లారెడ్డి గూడా , వంపుగూడా , కాప్రా , డాబాగార్డెన్స్ కాలనీల ప్రజలు కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏఈ నరేందర్, లైన్ ఇన్స్పెక్టర్ కిశోర్ రాప్రుభున్ కాప్రా కాంగ్రెస్ నాయ కులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్-ఫార్వర్డ్ ఇంజినీరింగ్‌పై దృష్టి సారించే మానవ సంబంధాల సమావేశం



హైదరాబాద్, జూన్ 13, 2024 ఫ్యూచర్-ఫార్వర్డ్ ఇంజినీరింగ్‌పై దృష్టి సారించే మానవ సంబంధాల సమావేశం - ఫార్వర్డ్ ఇంజనీరింగ్ హెచ్‌ఆర్ కాన్క్లేవ్ శనివారం నగరంలోని చిల్కూరు రోడ్డులోని అప్పా జంక్షన్ సమీపంలోని VJIT (విద్యా జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లో జరగనుంది. బీకాన్ 2024 పేరుతో, HR కాంక్లేవ్ %ఔౠ HR భాగస్వామ్యంతో జరుగుతుంది. ఇది ఇంజనీరింగ్ మరియు %వీదీూ% విద్యార్థుల మొత్తం కెరీర్ అభివృద్ధిపై దృష్టి పెడుతుంది. విద్యార్థులు నేరుగా పరిశ్రమ నిపుణులతో ముఖాముఖీ క్రిచించు కోవడానికి ఇది ఒక అరుదైన అవకాశం ఇది. VJIT 25వ సంవత్సర వేడుకల్లో భాగంగా ఈ కాన్క్లేవ్ నిర్వహిం చబడు తుంది. కళాశాల ప్రకారం, కాన్క్లేవ్ యొక్క లక్ష్యాలు, పరిశ్రమ నిపుణుల నుండి విద్యార్థులు జ్ఞానాన్ని సముపార్జించుకోవడం మరియు ఇంటర్న్‌షిప్‌లు, మెంటర్‌షిప్, ఉద్యోగ నియామకాలకు దారితీసే సంబంధాలు పెంపొందించడం మరియు విద్యార్థులను వాస్తవ-ప్రపంచ HR సవాళ్లు మరియు వినూత్న పరిష్కారాల వైపు దృష్టి సారించడం



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్‌ను..

# సాంప్రదాయ వైద్య పరిశోధన కోసం సహకార కేంద్రంగా ప్రకటన



హైదరాబాద్, మేజర్ న్యూస్: వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అధికారికంగా సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద సైన్సెస్ లోని హైదరాబాద్ కు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ ను,సాంప్రదాయ వైద్య పరిశోధన కోసం సహకార కేంద్రంగా నియమించింది". "సాంప్రదాయ వైద్యంలో మౌలిక మరియు సాహిత్య పరిశోధన" కోసం సిసి ఈ ఎన్ డి -177 తో కొల్లాబొరటివ్ సెంటర్ గా (సహకార కేంద్రంగా) ప్రతిష్టాత్మక గుర్తింపును జూన్ 3, 2024 నుండి ప్రారంభమయ్యే నాలుగు సంవత్సరాల కాలానికి గాను మంజూరు చేయడం జరిగింది.

1956లో స్థాపించబడిన ,హైదరాబాద్, ఆయుర్వేదం, యోగా, నేచురోపతి, సిద్ధ, సోవా-రిగ్పా,యునాని,హెూమియోపతి, బయోమెడిసిన్ భారతదేశంలోని.. ఇతర సంబంధిత ఆరోగ్య సంరక్షణ విభాగాలలో వైద్య-చారిత్రక పరిశోధనలను డాక్యుమెంట్ చేయడానికి ప్రదర్శించడానికి అంకితం చేయబడిన ఒక ప్రత్యేక మైన సంస్థగా గుర్తింపు పొందింది. సిసిఆర్ ఎ ఎస్ డైరెక్టర్ జనరల్, ఎన్ఐఐఎమ్ఎచ్ డబ్ల్యూఎచ ఓ - సీసీ హెడ్ అయిన ప్రొఫెసర్ వైద్య రబీనారాయణ ఆచార్య యొక్క నాయకత్వంలో నిరంతర కృషి ద్వారా ఈ అద్భుతమైన మైలు రాయిని సాధించారు. ఆ సంస్థ యొక్క పూర్వ అధికారుల ముందుచూపు, ప్రస్తుత అధికారుల సిబ్బంది యొక్క సమిష్టి కృషి తో ఆయుర్వేద మరియు ఆయుష్ విభాలలో సంస్థ సాధించిన పురోగతిని కొలబద్దగా నేడు సంస్థ కు ఈ గుర్తింపు వచ్చింది. డబ్ల్యుఎచ్ఓ ద్వారా ఈ హెూదా రావడం ఒక ముఖ్యమైన మైలురాయి గాను ,ఇది సాంప్రదాయ ఔషధ్ చారిత్రక పరిశోధన రంగంలో సిసిఆర్ఎఎస్ యొక్క అవిశ్రాంత ప్రయత్నాలను ప్రతిబింబిస్తుందని .ప్రొ.ఆచార్య పేర్కొన్నారు. భారతదేశంలో, ఆయుర్వేద విభాగంలో, జామ్‌నగర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ టీచింగ్ అండ్ రీసెర్చ్ న్యూ ఢిల్లీలోని మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా తరువాత,సాంప్రదాయ వైద్యం యొక్క విభాగమ్ లో మూడవ సారి డబ్ల్యూఎచ్ ఓ సహకార కేంద్రంగా చేరింది. "సాంప్రదాయ వైద్యంలో ప్రాథమిక సాహిత్య పరిశోధన "కోసం మొదటి సహకార కేంద్రంగా, ఆయుర్వేదం, యునాని, సిద్ధ సోవా-రిగ్పా కోసం దేశీయ వైద్యపరిభాషలను ప్రామాణీకరించడంలో ఐసిడి పదకొండవ ఎడిషన్ కోసం సాంప్రదాయ వైద్య మాడ్యూల్-%××% ని నవీకరించడంలో డబ్ల్యూ ఎచ్ఓ కి సహాయం చేస్తుంది. వ్యాధుల అంతర్జాతీయ వర్గీకరణ అదనంగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సహకార కేంద్రం సాంప్రదాయ వైద్యం కోసం పరిశోధన పద్ధతులను అభివృద్ధి చేయడం లో సభ్య దేశాలకు మద్దతు ఇస్తుంది. ఈ కార్యక్రమానికి సీసీఆర్ఎఎస్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్. వైద్య రబీనారాయణ ఆచార్య నాయకత్వం వహిస్తారు, డాక్టర్ గోలి పెంచల ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్చార్జి, యూనిట్ హెడ్, తోపాటు డా. సాకేత్ రామ్ రీసెర్చ్ ఆఫీసర్ (ఆయుర్వేదం), డాక్టర్ సంతోష్ మానే, రీసెర్చ్ ఆఫీసర్ (ఆయుర్వేద),సీసీఆర్ఎఎస్ ప్రధాన కార్యాలయం యొక్క సాహిత్య ప్రాథమిక పరిశోధన బృందం సమన్వయం వహిస్తారు. ఈ హెూదా సంస్థకు రావడంలో మార్గదర్శనం చేసిన భారత ప్రభుత్వ ఆయుష్ కార్యదర్శి వైద్య రాజేష్ కోటేచా కి డబ్ల్యూఎచ్ఓ -ఎస్ఈఎఆర్ఓ న్యూ ఢిల్లీ యొక్క సాంకేతిక అధికారి డాక్టర్ పవన్ గోదాత్వార్ డాక్టర్ ప్రదీప్ కుమార్ దువా, టెక్నికల్ ఆఫీసర్, టీ ఎమ్ యూనిట్, డబ్ల్యూఎచ్ఓ ప్రధాన కార్యాలయం కు సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్చార్జి డాక్టర్ గోలి పెంచల ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

# సాంకేతిక పరిజ్ఞానం భావి భారత నిర్మాతలైన విద్యార్థులకు పరిచయం చేయాలి

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రపంచానికి నిత్యం పరిచయమవుతున్న సరికొత్త ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం భావి భారత నిర్మాతలైన విద్యార్థులకి పరిచయం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన ఫ్యుచరిస్టిక్ ల్యాబ్ అన్ వీల్స్ అనే బస్‌ని రూపొందించినట్టు ఏడోద్వజ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపక సీఈవో మధులాష్‌బాబు తెలిపారు. ఫ్లో బస్‌లో, రోబోటిక్స్, ఏఆర్/వీఆర్, డ్రోన్ టెక్నాలజీ , 3డీ ప్రింటింగ్, 3డీ హెూలోగ్రామ్‌లు, మొబైల్ ప్లానిటోరియం వంటి అధునాతన సాంకేతిక వ్యవస్థని ఏర్పాటుచేశామని, విద్యార్థులు నేరుగా చూసి, టెక్నాలజీపై స్ఫూర్తి పొందవచ్చని పేర్కొన్నారు.

అత్యాధునిక సాంకేతికత, సెన్సార్‌లతో అనుసంధానించబడిన ఈ బస్ సౌర విద్యుత్‌పై పనిచేస్తుందన్నారు. ఏఐ యుగంలో నవీన ఆవిష్కరణలన్నీ ఒకేచోట చూసి, ప్రాక్టికల్‌గా అవగాహన, స్ఫూర్తి పొందే మొబైల్ సాంకేతిక ప్రయోగశాల సేవలని సభ్యత్వ పద్ధతిలో పాఠశాలలకి అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా వీక్షించే అవకాశాన్ని ఎడోడ్‌వాజ ఫౌండేషన్ ద్వారా కల్పిస్తామని చెప్పారు.

ఫ్లో బస్‌ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని
చక్రాలపై సాంకేతిక ప్రయోగశాలని, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి జూన్ 10 సోమవారం రవీంద్రభారతిలో టీజీఎస్ఆర్టీసీ ఛైర్మన్ సజ్జనార్ , ఐఏఎస్ అధికారి దేవసేన , విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం , నాంది వెంచర్స్ కో ఫౌండర్ వికాస్ కాట్రగడ్డ తదితర ప్రముఖుల సమక్షంలో



ప్రారంభించారని పేర్కొన్నారు. భారతదేశ విద్యారంగ ముఖచిత్రం మార్చడానికి, ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారనీ తెలిపారు. అద్భుత ఆవిష్కరణ చేసిన సీఈవో మధులాష్‌బాబుని సీఎం ప్రత్యేకంగా అభినందించారనీ. అమెరికాలోని జార్జ్ మేసన్ యూనివర్సిటీ నుంచి లక్ష డాలర్ల గ్రాంట్, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండింగ్ స్కీమ్ ద్వారా (ఎస్-ఎస్ఐఐఈ) 25 లక్షల రూపాయల పెట్టుబడి రావడంపట్ల ముఖ్యమంత్రి అభినందిస్తూ విద్యార్థులని ఆచరణాత్మక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడంలో ఫ్లో బస్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థుల అభ్యాసన అనుభవ సామర్థ్యాలని పెంచే ఈ విలక్షణ మొబైల్ బస్ సేవలు మరింత ముందుకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం గారికి సూచించారు.

# మానవాళి వ్యక్తిగత గోప్యతను బద్దలు కొడుతున్న అమెరికా నిఘా సంస్థలు

హైదరాబాద్ మేజర్ న్యూస్ : అమెరికా నిఘా సంస్థలు డైరెక్టెడ్ వెపన్స్ తో తమ వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించడం పై అభ్యంతరం తెలపాలనుకున్న ఈ బృందాన్ని అమెరికన్ కాన్సులేట్ వైపు వెళ్లకుండానే వారు బస చేసిన హెూటల్ దగ్గర వివరాలు తెలుసుకుంటున్నాం అని చెప్తూ కూడా టార్గెటెడ్ ఇండివిద్యువల్స్ ఆఫ్ ఇండియా కన్వీనర్ రావి తరుణ్ సహా మరో ముగ్గురిని గచ్చిబౌలి పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసారు ఈ సందర్భంగా ఇండివిద్యువల్స్ ఆఫ్ ఇండియా కన్వీనర్ రావి తరుణ్ మాట్లాడుతూ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్, న్యూరోవెపన్స్ ఎలక్ట్రానిక్ అస్సాల్ట్స్ , ఎఐ విక్టిమ్స్ ఈ పదాలు భారతీయులకు మరీ ముఖ్యం తెలుగువారికి కొత్త కావచ్చు కానీ అనేక మంది భారతీయులు వీటి బారిన పడి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఉద్యోగాల కోసం అమెరికా వెళ్లిన భారతీయ సంతతికి చెందిన చాలా మంది ఈ న్యూరో వెపన్స్ ద్వారా అమెరికా నిఘా విభాగాలు వేధింపులకు గురవుతున్నారు. కేవలం భారతీయ సంతతి మాత్రమే కాదు అమెరికాలో ఉంటున్న ప్రతి విదేశీ సమూహంలోనూ ఈ తరహా వేధింపులకు గురవుతున్న బాధితులు ఉన్నారు. న్యూరో వెపన్స్ ద్వారా అమెరికాలో ఉంటున్న వివిధ సమూహాలు ఏం ఆలోచిస్తున్నాయో తెల్సుకునే ప్రయత్నం మొదలైంది. అలా ఆలోచనల మీద నిఘాగా మొదలైన ఈ ప్రయోగాలు %ొ% మొదట ఒన్ వేలో కొనసాగాయి. అంటే ఎవరెవరు ఏం ఆలోచిస్తున్నారో తెల్సుకోవడం %ొ% దాన్ని ఇప్పుడు టూవేలోకి మార్చడానికి ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి. అంటే ఎవరు ఏం ఆలోచించాలో కూడా వారే నిర్ణయించి నేరుగా మెదళ్లలోకి ప్రవేశపెట్టడం. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మన రుచులేమిటి అభిరుచులేమిటి అనేవి తెల్సుకుని వాటిని సర్వ్ చేయడం మనం గూగుల్ సెర్చ్ ఇంజన్ ద్వారా అనుభవం చెందాం. గూగుల్ లోనో లేక ఇతర యాప్ ల ద్వారానో మీరు ఏ వస్తువును ఎక్కువగా ఆర్డర్ చేస్తున్నారో తెల్సుకుని మీరు బ్రౌజర్ ఓపెన్ చేస్తే అవే మీకు ప్రధానంగా కనిపించేలా చేయడం జరుగుతోంది. ఈ దశ దాటి మనం ఏం కోరుకోవాలో కూడా వాళ్లే నిర్ణయించే విధింగా బ్రెయిన్ కంట్రోల్ టెక్నాలజీని రూపొందించే పనిలో అమెరికా పరిశోధనాలయాలు నిమగ్నమై ఉన్నాయి. నిజానికి ఇది తొలిదశలో నిఘా విభాగాల కార్యక్రమంగా ప్రారంభమైనా క్రమంగా అమెరికన్ ప్రభుత్వాన్ని శాసిస్తున్న కార్పొరేట్ శక్తుల అవసరంగా మారింది. ఉదాహరణకు ఇడ్లీ తినాలకున్న వాడికి ఏ రకం ఇడ్లీఎక్కడ దొరుకుతుందో తెలియచేయడం ఇప్పుడు జరుగుతోంది. అసలు ఇడ్లీ మీకు ఇష్టం లేదు. మీకు పిజ్జా ఇష్టం అని మీతో అనిపించి అదే కొనిపించేలా చేయడం ఈ కొత్త ప్రయోగాల పరమార్థం. దీని వల్ల ప్రజలకు ఉండే ఫ్రీవిల్ అనే హక్కు శాశ్వతంగా హరించుకుపోతుంది. వ్యక్తిగత కోరికలు ఉండవు. మార్కెట్ లో ఏది లభ్యమవుతుందో దాన్నే జనం ఇష్టపడేలా ప్రపంచ మానవాళి మెదళ్లను కంట్రోల్ చేయాలనే తపన ఈ కార్పొరేట్ దిగ్గజాల మెదళ్లల్లో మొలిచింది. అ కోరికను సాకారం చేసుకోడానికి ఇప్పటికే వారి కంట్రోల్ లోకి వచ్చిన వివిధ సమూహాలకు చెందిన వ్యక్తులపై ప్రయోగాలు చేయడం ప్రారంభించారు. ఇలా వీరి ఇచ్చకు వ్యతిరేకంగా ప్రోగ్రామింగ్ చేయడానికి పూనుకోవడం వీరికి ఇబ్బందికరంగా తయారైంది. దీన్ని వేధింపుగానే వారు భావిస్తున్నారు. వీరందరూ టార్గెటెడ్ ఇన్డివిద్యువల్స్ గా వ్యవహరింపబడుతున్నారు. భారతదేశానికి చెందిన కొందరు టార్గెటెడ్ ఇన్డివిద్యువల్స్ అమెరిఆ రాయబార కార్యాలయం ఎదుట తమ నిరసన తెలియచేసే ప్రయత్నం చేసి ఈరోజు అరెస్ట్ అయ్యారు.శాంతియుతంగా అమెరికా రాయబార కార్యాలయం లో మెమోరాండం సమర్పించి మీడియా ముందు తమ పరిస్థితిని వివరించడం ద్వారా ప్రజలను జాగరుకుల్ని చేయాలనుకున్న వారిని వారు బస చేసిన హెూటల్ దగ్గరికి వచ్చి వివరాలు తెలుసుకుంటున్నట్టు మాట్లాడుతూ హఠాత్తుగా పోలీసులు అరెస్ట్ చేసి గచ్చిబౌలి పిఎస్ కు తరలించారు. అని అన్నారు.

# పెట్టుబడి ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి.. గత ఏడాది పని తీరు అర్థం చేసుకోవడం ముఖ్యం

## - బంధన్ ఏఎంసీ హెడ్ ఈక్విటీస్ మనీష్ గున్వానీ

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : హైదరాబాద్, జూన్ 13, 2024: పెట్టుబడి ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి గత ఏడాది పని తీరును అర్థం చేసుకోవడం ముఖ్యమని బంధన్ ఏఎంసీ హెడ్ ఈక్విటీస్ మనీష్ గున్వానీ తెలిపారు. ఎఫ్వై25 మొదటి త్రైమాసికం ముగిసే సమయానికి.. పెట్టుబడిదారుల ఆర్థిక దృక్పథం మిశ్రమ దృశ్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఎఫ్వై24లో విభిన్న పని తీరును ప్రదర్శిస్తుందన్నారు. 2023-24లో దేశీయ బీ2సీ వ్యాపారాలు, ఎగుమతి ఆధారిత కంపెనీల ఆదాయాలు బలహీనంగా ఉన్నాయన్నారు. పట్టణ వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్న బీ2సీ కంపెనీలు మంచి పనితీరు కనబరిచాయన్నారు. కానీ ద్విచక్ర వాహనాల అమ్మకాలు, ఎఫ్ఎంసీజీ, సిమెంట్ అస్థిరంగా ఉందన్నారు. దేశీయ బీ2బీ కంపెనీల ఆదాయాలు చాలా బలంగా ఉన్నాయని తెలిపారు. ఫార్మాస్యూటికల్స్ కొంచెం దిగువన ఉన్న రంగాలు కూడా బాగానే ఉన్నాయన్నారు. 2010-2020 పెట్టుబడి కొరత, బీ2బీ కంపెనీలు మంచి పనితీరును కొనసాగించడంతో స్థూలంగా ఈ ట్రెండ్‌లు ఎఫ్వై25లో కొనసాగుతాయని తెలిపారు. వినియోగం పుంజుకోవచ్చు కానీ క్యాపెక్స్, మౌలిక సదుపాయాల వృద్ధికి సరిపోదని తెలిపారు.

కాపెక్స్, వినియోగ చక్రాన్ని అనుసరించి.. 2000-2010 కాపెక్స్, 2010-2020 వినియోగం, ఆపై మళ్లీ 2020 నుంచి 2030 వరకు కాపెక్స్ జరుగుతుందన్నారు. ఈ కాపెక్స్ దశ ముగింపులో మళ్లీ బస్టను ఆశించవచ్చున్నారు. విద్యుత్ వంటి రంగాలలో కొరత ఉందన్నారు. కాపెక్స్‌లో (విద్యుత్ రంగంలో) పెద్దగా పికప్ లేకపోతే, బ్లాక్అవుట్‌లకు వెళ్లవచ్చున్నారు. పవర్, రోడ్లు, మెట్రోలు, ఆటో రంగాలలో డిమాండ్-సప్లయ్ అంతరాలు ఉన్నాయన్నారు. 2023-24లో కంపెనీలు ఇన్‌పుట్ ఖర్చులు తగ్గడం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందాయన్నారు. విశ్లేషకుల ప్రకారం.. ఆ ప్రయోజనాలు గరిష్ట స్థాయికి చేరి ఉండవచ్చున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఫ్లాట్ మార్జిన్‌లు అందుబాటులో ఉండవన్నారు. ముడి చమురుపై, చాలా వస్తువులకు కీలకమైన డ్రైవర్, ధరలు బ్యారెల్‌కు %వి%75 నుంచి %వి%85 బిబిఎల్ మధ్య మారుతాయని తెలిపారు. ముడి ధరలలో స్థిరత్వం కారణంగా దీర్ఘకాలంలో ధర తగ్గే అవకాశం లేదన్నారు. %వి%50 వరకు తగ్గిందన్నారు. ఇన్‌పుట్ కాస్ట్ బెనిఫిట్‌లు చాలా వరకు కంపెనీల మార్జిన్‌లలో కారకం కావడంతో, కొన్ని మినహాయింపులు ఉన్నప్పటికీ, ఫ్లాట్‌గా వృద్ధి చెందుతుందని అంచనా అన్నారు. ఎగుమతి కంపెనీల మార్జిన్‌లపై విదేశీ కరెన్సీ డైనమిక్స్‌ను పరిశీలిస్తే.. రూపాయి దాదాపు ఒకటిన్నర సంవత్సరాలుగా ఫ్లాట్‌గా ఉందన్నారు. క్షీణించడానికి స్పష్టమైన కారణం లేకుంటే అది మరో సంవత్సరం పాటు ఫ్లాట్‌గా ఉండవచ్చున్నారు. డాలర్ విలువ కూడా పెరిగే అవకాశం లేదన్నారు. ఎగుమతుల డాలర్-లింక్డ్ రియలైజేషన్‌లు ఫ్లాట్‌గా ఉండటం, దేశీయ వేతనాలు, ఇతర స్థిర వ్యయాలు 7-10 శాతం పెరగడం, ఐటి సేవలు, టెక్స్‌టైల్స్ వంటి రంగాలను ప్రభావితం చేసే మార్జిన్‌లపై ఒత్తిడిని కలిగిస్తుందని తెలిపారు. 2023-34లో సిమెంట్ వంటి రంగాలు డిమాండ్ ఒత్తిళ్లకు గురయ్యాయని తెలిపారు. దీని వల్ల అవి వాల్యూమ్ ఆఫ్‌టేక్ కోసం తక్కువ ధరలను ఉపయోగించాయని తెలిపారు. ఇది మార్జిన్‌లను దెబ్బతీసిందన్నారు. గత రెండు సంవత్సరాలలో, ప్రభుత్వ వ్యయం నామమాత్రపు జీడీపీ కంటే తక్కువగా ఉందన్నారు. ఇది సామూహిక వినియోగం మందగించడానికి దోహదపడిందని తెలిపారు. 2023-24లో ఎఫ్ఎమ్‌సిజి, సిమెంట్ విలువలలో పెరుగుదల దిగువకు పడిపోయిందన్నారు. దాని కోసం పదునైన తిరోగమన సంకేతాలు కనిపించడం లేదన్నారు. ఈ సమయంలో వినియోగం సాధారణంగా బలహీనంగా ఉందన్నారు. ఇది పునరుద్ధరణకు గురవుతుందా లేదా అనేది రుతుపవనాలు, బడ్జెట్ కొత్త ప్రభుత్వ విధానాలపై ఆధారపడి ఉంటుందన్నారు.

సూర్య





నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్న ఆశా కార్యకర్తల ధర్నాకు హాజరై మద్దతుగా మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య.

# భారీ వర్షానికి మాల్ బస్టాండ్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు

## సాగర్ హైవే పై అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేయాలి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : బుధవారం మధ్యాహ్నం కురిసిన బారి వర్షానికి మాల్ బస్టాండ్, వ్యాపార సముదాయంలోకి భారీ వరద నీరు వచ్చి చేరడంతో ప్రయాణికులు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. బస్టాండ్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారు కానీ, వర్షం నీరు బయటకు వెళ్లే దారి లేదు. గతంలో బస్టాండ్ నుంచి అవతలికి డ్రైనేజీ నీరు వెళ్ళనిక గూనలు ఉండేవి, కాంట్రాక్టర్ మట్టిపేసి దాన్ని పూర్చి వేశాడు. అదేవిధంగా మాల్ మార్కెట్లో వచ్చే వర్షం నీరు, వ్యర్ధాల నీరు సరైన డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో కొబ్బరి బోండాలతో సహా వచ్చి చేరడంతో ఉదయం ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ సెక్రెటరీ, ప్రభుత్వము, ఆర్టీసీ అధికారులు కల్పించుకొని వర్షపునీరు, మురికి నీరు. గోడకొండ్ల గ్రామం. మాల్ బస్టాండులోకి రాకుండా చేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరారు. వర్షం వచ్చినప్పుడు రంగారెడ్డి జిల్లా నుంచి వచ్చే నీరు కిందికి రావడంతో వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ వెంటనే కలగజేసుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పూర్తి చేయాలని వ్యాపారస్తులు ప్రజలు కోరారు. ఇండ్ల మధ్యల నీరు చేరడంతో మురికి నీరు ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు.

# యాదాద్రిలో తడిసిన గోపురాలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : అద్భుత శిల్పకళా వైభవంతో యాదాద్రి క్షేత్రాన్ని పునర్నిర్మించిన విషయం తెలిసిందే. ఆలయ నిర్మాణం అనంతరం ఈ కాలంలో ఇలాంటి నిర్మాణం చూసి భక్తులు సంభరమాశ్చర్యాలకు గురయ్యారు. గురువారం కురిసిన వర్షానికి తిరువీధిలో నిలిచిన నీటిలో ఆలయం తడిసి కృష్ణశిలరూపు ఆకట్టుకుంది. మధ్యాహ్నం కురుస్తున్న వర్షంలో ఆలయ ప్రాకారాలు మండపాలు, మాడ వీధిలో తడిసిన ఆలయం కొత్త రూపు సంతరించుకొని చూపరులను ఆకట్టుకుంటుంది. గోపురాలపై నుంచి పడిన వర్షపు నీరు, కిందకి జాలు వారుతున్నాయి. భక్తులు స్వామివారిని వర్షంలో తడుస్తూనే దర్శించుకున్నారు. మరోవైపు ఉదయం నుంచి ఉక్క పోతగా ఉండి వర్షం పడటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. వేడి నుంచి ఉపశమనం కలగడంతో ప్రజలు ఊరట చెందారు. యాదాద్రి పరిసర ప్రాంతాలతో పాటు, యాదగిరిగుట్ట మండలంలో కురిసిన వర్షం, సుమారు గంటన్నర పాటు వర్షం కురిసింది. యాదగిరిగుట్ట ప్రధాన రహదారితో పాటు ఆర్టీసీ బస్టాండ్ (బురద మయం) చిత్తడిగా మారింది వాహనాల రాకపోకలకు భక్తులకు, ఇబ్బందిగా మారింది. యాదగిరిగుట్ట పట్టణంలోని పలు కాలనీలలోకి వరద నీరు వచ్చి చేరింది. అక్కడక్కడ డ్రైనేజీలో మురుగు నీరు బయటకి పొంగి రోడ్ల పై ప్రవహించింది.

## వర్షాకాలంలో సక్రమించే వ్యాధుల పట్ల

# ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలి

## ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి





నూతనకల్, మేజర్‌న్యూస్ : వర్షాకాలంలో సంక్రమించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంతో పాటు స్థానిక గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలోనీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు వహించాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, ఎంపీడీవో సునీత, వైద్యాధికారిణి కీసర అశ్రితారెడ్డి, ఎంపీఓ శశికళ, ఏపీఎం కరుణాకర్, పంచాయతీ కార్యదర్శిలు, అంగన్వాడి టీచర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలంలోని సాధువెల్లి గ్రామంలో పురాతనమైన శివాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ నుంచి నిధులు మంజూరు చేయించాలని, దేవస్థాన పునర్నిర్మాణ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను గురువారం తన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. దేవాదాయ శాఖ నిబంధనల మేరకు, దేవాదాయ శాఖ అకౌంట్ లో 10 లక్షల రూపాయలు డిపాజిట్ చేశామని. దేవాదాయ శాఖ ఇచ్చే 40 లక్షల రూపాయలు త్వరగా మంజూరు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి తక్షణమే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే కు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పులుగం రవి,నాయకులు సుంకే ప్రసాద్, డొంకేన బాలరాజు,గణేష్,చిర్ర రాజిరెడ్డి, సప్పిడిసత్యనారాయణ, కే.మనోహర్, లక్ష్మణ్, దయాకర్, మీసా వెంకటేష్, డి.పాండు పాల్గొన్నారు.

# ఆలయంలో విశేష పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్రయుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేద మంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 23,89,661.